

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-గండీడ్

గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజుకు చేరింది.వికారాబాద్ జిల్లా సాధన సమితికి మద్దతుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్,వివిధ గ్రామ నిరుద్యోగులు ప్రజాప్రతినిధులు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ విలీనం చేసేంతవరకు సమ్మె విరమించేది లేదని వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు తెలిపారు.అనంతరం ఎమ్మార్వో నాగలక్ష్మికి ఎంపీడీవో రూపేందర్ రెడ్డికి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డికి మండలఆఫీసుల్లో వికారాబాద్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

మహబూబ్‌నగర్

శనివారం సెప్టెంబర్ 23, 2023 www.navatelangana.com

కటింగ్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని గ్రామంలో శుక్రవారం హెయిర్ కటింగ్ షాప్ ఓపెనింగ్ చేసి అదే షాప్ లో హెయిర్ కటింగ్ చేసుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉదయాన్నే హైదరాబాదు నుంచి గ్రామానికి చేరుకొని షాప్ ఓపెనింగ్ చేసి అనంతరం కటింగ్ చేయించుకున్న ఏకైక వ్యక్తి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ మాజీ ఎంపీపీ ఏ నరసింహులు సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి గ్రామ సర్పంచ్ భర్త ఆనంద్ గౌడ్ తో పాటు పలువురు ఆయన వెంట ఉన్నారు.

'పాలమూరు'కు సుస్తీ

- జలుబు దగ్గు జ్వరంలో పాలమూరు
- పరీక్షలు చేస్తే కరోనా లక్షణాలు ఉంటాయంటున్న డాక్టర్లు
- సీజనల్ వ్యాధులతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఉక్కిరి బిక్కిరి
- ప్రభుత్వస్పత్రిలో పెరిగిన ఓపి
- ఆర్ఎంపి డాక్టర్లది వైద్యంలో పై చేయి
- వైరల్ ఫీవర్ పట్ల జాగ్రత్తగా ఉండాలి
- డాక్టర్ మాణిక్యాల చిన్నయ్య అనిత కేర్ వెల్ సెంటర్నా నాగర్ కర్నూల్



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను విష జ్వరాలు చుట్టూ ముడుతున్నాయి. రీజనల్ వ్యాధులతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వైరల్ ఫీవర్ తో విష జ్వరాలు సోకి మంచం పడుతున్నారు. పదిమందిలో ఒకరికి మలేరియా బయటపడుతుంది. ప్రభుత్వాస్పత్రుల కేంద్రాలలో రోగుల సంఖ్య పెరిగింది. పరీక్షలు చేస్తే కరోనా లక్షణాలు బయటపడతాయని డాక్టర్లు చెబుతున్నారు. దగ్గు పడిశం జ్వరం ముక్కుదిబ్బ ఒంటి వ్యాధులతో జిల్లా వనికి పోతుంది. ముఖ్యంగా ఏజెన్సీ నల్లమల ప్రాంత చెంచువాసులు విష జ్వరాలతో వణికిపోతున్నారు. విషజ్వరాలు వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్న వారు డాక్టర్ సలహాతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా ప్రజలు రోగాల బారిన పడి అనేకమంది ఆస్పత్రి పాలౌవున్నారు.నెలల తరబడి వ్యాధి తగ్గక ఆస్పత్రుల పాలవుతుంది. గతంలో జలుబు వస్తే మందులు వాడినా వాడకపోయినా వారం రోజుల్లో జ్వరం తగ్గిపోది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. జలుబు వీడడం లేదు. మంచం నుండి



లేవడం లేదు. ఉమ్మడి జిల్లాలో నీ ప్రభుత్వాసుపత్రులు కిట కిటలాడుతున్నాయి. ఓపీ కి వచ్చిన వాళ్ళు అధిక శాతం సీజనల్ వ్యాధి బారిన పడిన వారే వస్తున్నారు. ప్రధానంగా నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల నారాయణపేట మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాలలోని ప్రధాన ఆస్పత్రులలో ప్రతిరోజు 500 నుండి 1000 మందికి పైగా రోగాల బారిన పడుతున్నారు. రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల వల్ల వైరల్ బాధితులు పెరిగిపోతున్నారు. ఆస్పత్రికి వచ్చే వారిలో జలుబుతో పాటు దగ్గు జ్వరం బాధితులు అధికంగా ఉన్నారు. రాత్రి పగలు తగ్గి ఎదలు నొప్పులు పడు తున్నాయి. నిరంతరం ముక్కు కారిపోతుంది. ఈ వైరల్ జ్వరాలు చిన్న పిల్లలు వృద్ధులలో ఎక్కువగా వస్తోంది. గతంలో కరోనా సోకిన వారిలో వైరల్ లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు.

సమ్మెలో సిబ్బంది ఉండడం చేత

గతంలో పాతిక రోజులుగా రెండో శ్రేణి ఏఎన్ఎంల సమ్మెలో ఉన్నారు. దీంతో గ్రామాల్లో వ్యాప్తి చెందుతున్న వైరల్ జ్వరాలపై ఎవరూ పట్టించుకోలేదు. ఆశాలు అంగనవాడీలు సైతం సమ్మెలో ఉండడం చేత చిన్నారులు బాలింతలు వృద్ధుల ఆరోగ్య సమస్యలపై పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. వైరల్ ఫీవర్ లక్షణాలను నివారించగలిగితే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని పలువురు డాక్టర్లు సైతం అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

ఏజెన్సీ విలవిల

ప్రధానంగా లోతట్టు ప్రాంత ప్రజలకే గాక ఏజెన్సీ ప్రాంత చెంచులు వైరల్ విష జ్వరాల బారిన పడుతున్నారు. అధిక వర్షాలు రావడమే గాక శుద్ధమైన నీరు ఏజెన్సీ వాసులకు లభించడం లేదు. దట్టమైన అడవిలో ప్రధాన రహదారికి 50 కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల వీరు కు మినరల్ తాగునీళ్లు దొరకవు. చలిమెలు బుగ్గలు కాల్వల నీళ్ల దిక్కు. కలుషితమైన నీరు తాగడం వల్ల వీరు తరచుగా అనారోగ్యాల బారిన పడుతున్నారు. దోమలు కుట్టడమే గాక సరైన రక్షణ లేకపోవడం వల్ల మీరు పడుతున్న బాధలు వర్ణనాతీతం.

వైరల్ ఫీవర్ సోగితే పరమ చికిత్స తక్షణ అవసరం



జిల్లావ్యాప్తంగా వైరల్ ఫీవర్ పట్టిపీడుస్తుంది. వర్షాలు కురిడమే గాక మనం తీసుకునే తాగునీరు సైతం కారణ మవుతున్నాయి. ఇప్పటికిప్పుడు పరీక్షలు చేస్తే కరోనా లక్ష ణాలు బయటపడతాయి. కానీ కరోనా లక్షణాలు ఉన్నప్పటికీ గతంలో ఉన్న ప్రమాదము ఏమీ కాదు. కానీ వైరల్ ఫీవర్ గురైన వారు నిరంతరం మాస్కు ధరించాలి. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి వైరల్ ఫీవర్ తగ్గేదాకా జాగ్రత్తగా ఉండాలి.

డాక్టర్ మాణిక్యాల చిన్నయ్య
అనితకేర్వెల్ సెంటర్ నాగర్ కర్నూల్

కరువునేలన జలదృశ్యం గోడపత్రిక ఆవిష్కరణ




నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కవులు స్వాగతాంజలి పలకనున్నారు. పాలమూరు జలహారం - కరువునేలన జలదృశ్యం అనే అంశంపై ఉమ్మడి పాలమూరు జిల్లా కవులు కవిసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పాలమూరు సాహితీ అధ్యక్షులు భీమ్ పల్లి శ్రీకాంత్ తెలిపారు. గోడపత్రికలను శుక్రవారం జిల్లా కేంద్రంలో గల లుంబిని హైస్కూల్‌లో కవులు ఆవిష్కరించారు. ఈమధ్యనే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభమైన నేపథ్యంలో ఈనెల 24 న నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా కవుల కవిసమ్మేళనాన నిర్వహిస్తున్నట్లు వార తెలిపారు. కవిసమ్మేళనం నాగర్ కర్నూలు జిల్లాకేంద్రంలోని హౌజింగ్ బోర్డు వద్దగల శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం 9 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కవిసమ్మేళనంలో పాల మూరు - రంగారెడ్డి ఎత్తి పోతలతో సస్యశ్యామలమవుతున్న వైనంపై కవిత్వం రాసి కవిసమ్మేళనంలో వినిపించాలని ఆయన కవులను కోరారు. ఈ కవిసమ్మేళనానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రజాకవి గోరటి వెంకన్న, నాగర్ కర్నూలు శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, తెలంగాణ వికాస సమితి నాయకురాలు డా. ఎ.జయంతి, కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్ రెడ్డిలు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్. విజయకుమార్, ప్రముఖ కవులు కె.లక్ష్మణ్ గౌడ్, బోల యాదయ్య, కె.పి.లక్ష్మీనరసింహ, వేంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో భీంపల్లి శ్రీకాంత్ హాజరు

నవ తెలంగాణ-
మహబూబ్ నగర్

హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, గురజాడ ఫౌండేషన్ (అమెరికా) వారి సంయుక్త నిర్వహణలో " మహాకవి గురజాడ అప్పారావు గారి జీవితం - రచనలు " అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో జిల్లాకు చెందిన పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన జాతీయ అంతర్జాల సదస్సులో భీంపల్లి శ్రీకాంత్ "గురజాడ నూతన సృష్టి ముత్యాలసరాలు" అనే అంశంపై పత్రసమర్పణ చేశారు. ఇందులో ముత్యాల సరాలు అనే నూతన సాహిత్య ప్రక్రియను గురజాడ ఎందుకు సృష్టించవలసి వచ్చిందో వివరంగా తెలిపారు. ముత్యాలసరాలు ప్రక్రియలో "దేశభక్తి, పూర్ణమ్మ కథ, కన్యక, మనిషి" వంటి గేయకథలు తెలుగు సాహిత్యంలో విశేష ప్రజాదరణ పొందాయన్నారు. ఈ సమావేశానికి హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ భూక్య తిరుపతి సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సదస్సు సహ సంచాలకులు, హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు, డాక్టర్ బాణాల భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని మోతీగనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక నిరంతరం బీఆర్ఎస్ పార్టీ లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం బాలానగర్ మండలం మోతి ఘనపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు సాగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీరు రైతులకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని ఆయన అన్నారు.

పచ్చదనం పరిశుభ్రత.. ' నీ అడ్రస్ ఎక్కడ '

- ఉపాధి హామీ కార్యాలయం ముందు ఇలా
- కాగితాల లెక్కల ప్రకారమే మొక్కలు పెంచడం



నవతెలంగాణ- బాలానగర్

పచ్చదనం పరిశుభ్రత నిర్వహించే ఉపాధి హామీ కార్యాలయం ముందు ఇలా ఉంటే ఊరురా ఎలా ఉంటుంది. పచ్చదనం పరిశుభ్రత మన అందరి బాధ్యత అని మండల ఉపాధి హామీ కార్యాలయం ఎంపీడీవో ఉపాధి హామీ సిబ్బందిహామీలు ఇస్తుంది. కానీ తమ కార్యాలయం ముందు చెత్తాచెదారం పేరుకుపోయింది.

బాలానగర్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే వద్ద ఉన్నాయి. ఉపాధి హామీ. తహసీల్దార్ కార్యాలయం అభివృద్ధి కార్యాలయం. వ్యవసాయ శాఖ. గ్రంథాలయం. మహిళా సమాఖ్య భవనాలు ఒకే వర్ధన ఉండాలని గతంలో ప్రభుత్వం నిర్మించింది ప్రహరీ గోడ లేక ప్రభుత్వ స్థలంలోనే కొందరు ఆక్రమించుకుంటున్న అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదు. మాకెందుకులే నిల గడిస్తే సరిపోతుంది అని వదిలేస్తున్నారు. ఉపాధి హామీ అధికారులు సిబ్బంది ఇష్టానుసారముగా వ్యవహరిస్తూ మొక్కలు నాటడమే తప్ప నీళ్లు పోయడం మార్చారు రోడ్డు పక్కన ముక్కలు నాటారు ఎక్కడి మొక్కలు అక్కడ ఎండిపోయాయి ఇదేమిటి అంటే ఇన్ని ముక్కలు నాటాము గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఆచరణలో మాత్రం లేదు ఉపాధి హామీ కార్యాలయం ముందు పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్త కాగితాలు కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి వాటిని తొలగించే నాథుడే లేడు.

హక్కుల కోసం పోరాడుతాం : సీఐటీయూ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వం దగ్గర హక్కులు తాకట్టు పెట్టి భజనలు చెయ్యమని పోరాడి సాధించుకుంటామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శు క్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి భారీ ప్రదర్శనగా డీఈఓ ఆఫీస్, రైల్వే స్టేషన్, ఎర్ర సత్యం విగ్రహం, తెలంగాణ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తిలు హాజరై ప్రసంగిస్తూ గత 12 రోజులుగా తమ డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలకు పాల్పడుతుందన్నారు. నాయకులను అరెస్టు చేయడం , నిర్బంధ పాలనకు నిదర్శనం అనే వారు ఆరోపించారు. తమ సంఘం ఎప్పుడు ప్రభుత్వం దగ్గర భజనలు చేసి కాలం గడపలేదని, డిమాండ్లు సాధించుకునేంతవరకు సమరశీల పోరాటాలు చేసి విజయం సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను రాకుండా అడ్డుకోవడం, సెంటర్ల తాళాలు పగలగొట్టడం, టీచర్లను హెల్పర్లను బెదిరింపులకు పాల్పడుతూ, వారిని సస్పెండ్ చేస్తామని టెర్మినేట్ చేస్తామని సిడిపిఓలు సూపర్వైజర్లు బెదిరిస్తున్నారని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2018 లో పెంచిన జీతాలు నేటికి ఇవ్వలేదని, 3 సంవత్సరాలుగా టీఏడీఏలు బకాయి ఉన్నాయని ,తక్షణమే విడుదల చేసి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో యూనియన్ జిల్లా కార్యదర్శి పుష్పలత మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమ్మెను కొనసాగించి తీరుతామన్నారు. తాటాకు చప్పుళ్లకు బెదిరే ప్రసక్తే లేదని, ప్రభుత్వం దిగివచ్చి తక్షణమే చర్చలు జరిపి డిమాండ్లు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పట్టణంలో కొంతమంది ప్రభుత్వంతో లాలూచీపడి సంఘాన్ని విచ్ఛినం చేసే కుట్ర చేస్తున్నారని వీటిని ఛేదించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, నీలావతి కమల, గౌస్య బేగం, కవిత, విజయలక్ష్మి ,కళావతి వరలక్ష్మి, లక్ష్మీ ,పద్మ సత్యమ్మ , సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి తెలుగు సత్తన్న జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ నాయకులు బాగి కృష్ణయ్య కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి
- సీపీఐ(ఎం) ప్రజాసంఘాల నాయకుల ,సంఘీభవం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణ కేంద్రంలో ధర్నా చౌక్ దగ్గర ఎస్ఎఫ్ఐ నాయకులు ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, సంఘీభవంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో సమస్యలు తీవ్రంగా ఉన్నా యన్నారు.రాష్ట్రంలో గత 5 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 5,177 కోట్లు బకాయిలో ఉన్నా యన్నారు. అవి తక్షణమే విడుదల చేయా లన్నారు.పెరిగిన ధరలకు అనుకూలంగా ఫీజు రీయిం బర్స్‌మెంట్‌ను పెంచేలా బడ్జెట్ విడుదల చేయాలన్నారు.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్ష కు మద్దతుగా పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మారుతీ ,సీతారాం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సురేష్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోహన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకుడు నందు రాము, సాయి, అజయ్, మణికంఠ, బాలకృష్ణ, శ్రీనాథ్,పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు మహేష్, నాయకులు అంజి ,తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

తరాలు మారిన తలరాతలు మారలే

- 20 గ్రామాలకు సౌకర్యం కలగనున్న కాజిబే వంతెన.
- ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఉదిత్యాల.
- సూరారం కాశివ్వవంతెన

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల .సూరారం మధ్యలో దుందుభి వాగు పైన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెరువుతో రెండు కోట్ల విలువచేసే వంతెన బీటీ రోడ్డు పనులు బొమ్మరంగా సాగుతూ సూరారం నుండి ఉ డిత్యాల వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయటంతో 20 గ్రామాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. షాద్‌నగర్ వెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు తక్కువ కావడంతో వాగు దాటాలంటే వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడుతూ ఉండేవారు నేడు ఆ



కల నెరవేరబోతుందని స్థానిక ప్రజలు లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో నిర్మించాల్సిన వంతెన తప్పుడు సమాచారంతో వేరే దగ్గర నిర్మించారు పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాశివ్వవంతెన బీటి రోడ్ నిర్మించడంతో పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే నెలలో వంతెన ప్రారంభోత్సవం అవుతుందని గ్రామస్తులు తెలిపారు.

నవతెలంగాణ 2
వనపర్తి
శనివారం సెప్టెంబర్ 23, 2023 www.navatelangana.com

గుండెపోటుతో జూనియర్ అకౌంటెంట్ మృతి



వనపర్తి : జిల్లా కేంద్రంలోని జిల్లా కోశాధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న రవి రాథోడ్ శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారని డిపిఆర్ఓ సీతారాం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవి రాథోడ్ మధ్యాహ్నం 3.20 గంటలకు అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యంలోనే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాతృవియోగం



వనపర్తి : సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య మాతృమూర్తి డి. కురువమ్మ శుక్రవారం మరణించింది. డి కురువమ్మ కష్టజీవని, ఆమె అనారోగ్యంతో గత కొంతకాలం నుండి మంచంపై పడి ఉన్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు తెలిపారు. ఆమె కుమారుడు డి. కురుమయ్య సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శిగానూ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా సామాజిక ఉద్యమాలలో పనిచేస్తున్నారని తెలిపారు. డి కుర్మయ్య కుమారులు నిపుణ్ పోలీస్ సిఐగా హైదరాబాదులో పనిచేస్తున్నారన్నారు. క్రాంతి,చిన్న తదితులున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. డి. జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, డి .బాల్ రెడ్డి, డాక్టర్ మురళీధర్, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,నాయకులు ఎం. రాజు, గంధం గట్టయ్య, గంధం మదన్, జి. బాలరాజు, జి. రాబర్ట్, వివిధ ప్రజా సంఘాలు కార్మిక సంఘాల నాయకులు గోపాలకృష్ణ ,రత్నయ్య, జి . స్వామి,తదితరులు పూల మాలలు వేసి భౌతికకాయానికి పూలమాలలు వేసి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియలు నిర్వహించారు. ఎర్రజెండా పోరాటంలో ఆమె కుమారుడు నిరంతరం డి కురుమయ్య ప్రజా శ్రేయస్సు కోసం అంకితభావంతో నేటికీ పనిచేస్తున్నాడని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు వారి యొక్క పని విధానం గురించి కొనియాడారు. ప్రజా శ్రేయస్సు కోసం కుమారుని అందించిన కురువమ్మ ధన్యజీవి అన్నారు.

డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తనిఖీ

వనపర్తి :వనపర్తిలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి శుక్రవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న పలు కేసులపై అధికారులతో ఆరా తీశారు. ఈ తనిఖీలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ టి ఆనంద్ రెడ్డి, వనపర్తి సీఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూర్ సీఐ రత్నం, డీఎస్పీ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ పోలీస్ స్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. తరువాత పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు.ఎస్సై పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీపనగండ్ల : తూముకుంట వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 9 ట్రాక్టర్లను స్పెషల్ టీం పోలీస్ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి పోలీసులకు అప్పజెప్పారు. విచారణ చేపడుతున్నట్లు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు ను విచారణ చేయడం జరుగుతుందని ఎస్సై రవి ప్రకాష్ పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



రేవల్లి :నాగపూర్ గ్రామానికి చెందిన కోనేరు కృష్ణయ్య (45) గౌరీ దేవి పల్లి గ్రామం నుంచి తన సొంత ఊరు అయిన నాగపూర్ గ్రామానికి వచ్చే దారిలో రోడ్డు ప్రమాదంలో బైక్ మీద నుంచి కింద పడ్డాడు. దీంతో ఎడమ భుజం ఎముక విరిగింది. అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు సుల్తాన్ ,వేణుగోపాల్ కలసి, సత్యశిలా రెడ్డితో మాట్లాడారు వెంటనే సత్య శీల రెడ్డి మేఘా రెడ్డి తో చెప్పడంతో, మేఘ రెడ్డి స్పందించి, వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుల్తాన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డ్ కు చెందిన గాదిమూడి ఎల్లయ్య తీవ్ర అనారోగ్యంతో గత వారం రోజులుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో స్పందించి మెరుగైన వైద్యం కోసం మేఘన్న భరోసా పథకం క్రింద? 5000/-(అయిదు వేలు) ఆర్థిక సహాయం ప్రకటించగ ఇట్టి సహాయాన్ని అతని ఇంటికి వెళ్లి అందచేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్,జిల్లాసెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్,టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్,జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ నాయకులు,నాయకులు వినయ్,గంధం పాండు,సిద్ధి అశోక్,ఖాసీం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా వెంకట్రాములు

మదనాపురం : మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన మ్యాతర్ల వెంకట్రాములు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శిగా నియామించారు. .మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం జరిగిన శిక్షణ తరగతుల సమావేశంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్, అజ్జకొలు వెంకట్రాములును ఎంపిక చేశారు.గత కొన్నెండ్లుగా ఇక్కడ పనిచేసిన అమరచింత రాజు ఆత్మకూర్ మండలానికి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎంపికైన వెంకట్రాములు మాట్లాడారు.కొన్ని సంవత్సరాల నుండి వివిధ శాఖల్లో పని చేస్తూ అందరి సహకారం వల్ల ముందుకు సాగుతున్నానన్నారు.గ్రామాల్లోని శాఖలు,ఆయా సంఘాలను కలుపుకొని ప్రజలను చైతన్యపరుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అన్నదాన కార్యక్రమం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం వివిధ కాలనీలో వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భార్గవి నగర్ లో మున్సిపల్ చైర్మన్ దంపతులు గాయత్రి రవికుమార్ యాదవ్, వాసవి కాలనీ నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వినాయక నగర్, రామకృష్ణ కాలనీలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇటి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డి పోటీలకు శివకృష్ణ ఎంపిక

నవ తెలంగాణ- ఆత్మకూర్



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామానికి చెందిన శివకృష్ణ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వనపర్తి జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి డాక్టర్ ఎం రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈనెల 25 నుండి వచ్చేనెల 22 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో యువ సీరియస్ కు ఎంపికైన శివకృష్ణను అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కబ్బడ్డీ సంఘ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి ,అసోసియేషన్ సభ్యులు కురుమయ్య, శ్రీనివాసరెడ్డి ,హన్మిరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఆర్ డి ఓ విచారణ



వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్ దీన్నె ,రంగవరం , పుల్గర్ చర్ల గ్రామాల శివారులో ఉన్న 357 సర్వే నెంబర్లు భూ సమస్యలపై మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గోపాల్ దీన్నె సర్పంచ్, గ్రామ రైతులు రంగవరం గ్రామ సర్పంచ్, రెవెన్యూ అధికారులతో, రైతులతో కలిసి వనపర్తి ఆర్డిఓ పద్మావతి కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలన చేసి రికార్డులను పరిశీలించారు. విచారణ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సర్టిఫికెట్లు ఆయా గ్రామాల సర్పంచ్లు ఇచ్చి ఇద్దరు రైతులు ఇరు వర్గాల వారితో త్వరలో ఆర్డిఓ ఆఫీస్ లో సమావేశాన్ని ఏర్పాటు చేసి విచారించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్కడికి రావాలని ప్రజా ప్రతినిధులకు ఆర్డీవో సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ ఐ కురుమూర్తి, సర్వేయర్ పెన్నయ్య జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరాటంకంగా అభివృద్ధి పనుల కొనసాగింపు

- 29న జిల్లాకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్
- రూ.10 కోట్లతో అద్భుతమైన ఐటీ టవర్
- అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : వనపర్తి నియోజకవర్గానికి మంత్రిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధించిన వివిధ రకాల అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లోని మంత్రి నివాసంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి దాదాపు 200 కోట్ల అభివృద్ధి పనులు సాధించామని చెప్పారు. ఇప్పటికే వివిధ దశల్లో కొన్ని పనులు కొనసాగుతున్నాయని కొన్ని పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం మరో 55 కోట్లు వివిధ అభివృద్ధి పనుల రీత్యా ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. అందులో ప్రధానంగా రూ.10 కోట్లతో వనపర్తికి అద్భుతమైన ఐటీ టవర్ ను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. త్వరలో ఐటీ టవర్ నిర్మాణానికి జీఓ వస్తుందన్నారు. ఈ మధ్యకాలంలోనే బ్రిడ్జ్ లు, రహదారులు, భవనాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కందకం, డబల్ బెడ్రూం ఇండ్లు, ఓల్డ్ హాస్టళ్ల పునరుద్దరణ తదితర వనపర్తి పట్టణాభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పెబ్బేరు పట్టణాభివృద్ధి కోసం రూ.5 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. పెబ్బేరు సంత అభివృద్ధి కోసం ఈ నిధులు వినియోగిస్తామన్నారు. టఫ్ ఐడీసీ కింద నిధులు మంజూరు చేసిందన్నారు. అన్ని రహదారుల మీద భవిష్యత్ లో ఇబ్బందులు రాకుండా హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామన్నారు. జెర్రిపోతుల వాగు, రామాటాకీస్, గోపాల్ పేట, కంచిరావులపల్లి చాపల వాగు వద్ద బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. వనపర్తిని జిల్లాను చేయడంతో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇక్కడ నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషిచేస్తున్నామన్నారు. త్వరలోనే అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇండ్ల ప్లాట్లు ఇస్తామన్నారు. అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. దశలవారీగా అందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తామన్నారు. పేదలైన జర్నలిస్ట్ లకు గృహలక్ష్మి, డబల్ బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయిస్తామని చెప్పారు. వనపర్తి జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి రూ.50 లక్షలు వెచ్చిస్తామన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (%ఖభీక్మీణజ%) కింద వనపర్తి, పెబ్బేరులకు రూ.55 కోట్ల మంజూరు చేసిన ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 29న కేటీఆర్ రాక సందర్భంగా అత్యంత భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్ తనకు మంత్రిగా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ శాఖకు వన్నె తెచ్చానని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే వనపర్తి బలమైన భవిష్యత్ కు పునాది వేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పెబ్బేరు వైస్ చైర్మన్ కర్రె స్వామి, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు, ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్

వనపర్తి : ఈనెల 29న వనపర్తి జిల్లాకు రానున్న రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ రూ. 66.42 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం, గంజ్ లో టౌన్ హాల్, సమీకృత మార్కెట్, మెడికల్ కళాశాల ప్రాంతాలను కలెక్టర్ తేజస్విని అందలాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన, బహిరంగసభ ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రూ.425 కోట్ల మిషన్ భగీరథ పనులను కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. రూ.73 కోట్ల బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ.5.08 కోట్లతో రాజాపేటలో నిర్మించిన 96 డబల్ బెడ్రూం ఇండ్లు లబ్దిదారులకు అందజేస్తారని తెలిపారు. రూ.75 లక్షలతో నిర్మించిన ఆచార్య జయశంకర్ పార్క్, కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేపడతారన్నారు. రూ.2.80 కోట్లతో నిర్మించిన షాదీఖానాను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.2.75 కోట్లతో నిర్మించే బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాలకు శంకుస్థాపన చేస్తానని మంత్రి చెప్పారు. నాగవరం వద్ద రూ.1.02 కోట్లతో నిర్మించిన భూసార పరీక్షల కేంద్రం, రూ.50 లక్షలతో నిర్మించిన యానిమల్ కేర్ యూనిట్, రూ.కోటితో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ ను ప్రారంభిస్తారని తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.15 కోట్లతో నిర్మించే అంతర్గత రహదారులు, డ్రెయిన్ల పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రూ.కోటితో రాజీవ్ చౌక్ లో నిర్మించిన సురవరం గ్రంథాలయం, గంజ్ లో రూ.20 కోట్ల సమీకృత మార్కెట్, రూ.5.75 కోట్లతో నిర్మించిన టౌన్ హాల్ ను ప్రారంభిస్తారని తెలిపారు. పీర్లగుట్టలో రూ.15.50 కోట్లతో నిర్మించిన 294 డబల్ బెడ్రూం ఇండ్లు, రూ.1.25 కోట్లతో నిర్మించిన వైకుంఠధామం ప్రారంభం ఉంటుందన్నారు. రూ.48.50 కోట్లతో నిర్మించే పెబ్బేరు రహదారి పనులు, రూ.25.52 కోట్లతో నిర్మించే జేఎన్ టీయూ హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గంజ్ లో ఐటీ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు.మంత్రి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సూపరిండెంట్ ఇంజనీర్ రాధాకృష్ణమూర్తి, డి ఈ. ఈ నాగేశ్వరరావు ,ఏఈ కృష్ణయ్య, కాంట్రాక్టర్, డి ఎం ఓ స్వరణ్ సింగ్, మార్కెట్ సెక్రెటరీ లక్ష్మయ్య, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాలకు ప్రభుత్వ చేయూత: మంత్రి



నవతెలంగాణ వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం చేయూతని అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో వనపర్తి జిల్లాలోని దివ్యాంగులైన 128 మంది పిల్లలకు వీల్ చైర్స్ , హియరింగ్ ఎయిడ్స్ తదితర ఉచిత ఉపకరణాలను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం 270 మంది మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లను మంత్రి నిరంజన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు అందరూ ప్రేమను పంచాలని ఆయన సూచించారు. వారికి తల్లితండ్రులు అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. అన్ని రకాలుగా దివ్యాంగులకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. రూ.4016 ఆసరా ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. దివ్యాంగులైన పిల్లలకు కాలక్రమంలో మంచిగ అవుతుందన్నా ఆశాభావంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడబిడ్డలు వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. కుట్టుమిషన్లతో జీవనోపాధి పొందాలన్నారు. గతం కన్నా కుట్లు, అల్లికల పనులకు ఆదరణ పెరిగిందన్నారు. అనేకమంది మహిళలు ఈ రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా చేయూత అందిస్తున్నామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రభుత్వం బెదిరిస్తే ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తాం : సీఐటీయూ



వనపర్తి : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రిలే నిరాహార దీక్షలను అంగన్వాడి ఉద్యోగులు ప్రారంభించారు. అంగన్వాడీల దీక్షలకు సిఐటియు, వివిధ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలనే తదితర డిమాండ్స్ పరిష్కరించాలని 12 రోజులుగా ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వం, అంగన్వాడి ఉద్యోగులను తొలగిస్తాం అని భయపెట్టడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. సమస్యలపై పోరాడే సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికం అన్నారు. మళ్ళీ పాత పద్ధతి లోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలు సమస్యలను పరిస్కారం చేయక పోగా మరింత అసంతృప్తిని పెంచాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని అంగన్వాడీ ఉద్యోగుల జేఏసీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణమ్మ, శారద, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్యన్ రమేష్ సూర్యవంశం రాము, మద్దిలేటి, అంగన్వాడి ఉద్యోగ సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా కోశాధికారి రాధ, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి సుమతి, జ్యోతి ,శారద, అరుణ సుగుణ బాయ్,శాంతాబాయి, నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ, రమాదేవి, సునంద, జిల్లాలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి :ఏఐటీయూసీ

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో 89 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. మాసన్న డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం సమీపంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. దశాబ్దాలుగా స్వీపర్లు కొందరు నెలకు రూ.లు 1623 కు, మరికొందరు రూ.లు నాలుగు వేల వేతనానికి పనిచేస్తూ శ్రమదోపిడికి గురయ్యా రన్నారు. ప్రభుత్వంలోని ఏ శాఖలో కూడా ఇంత తక్కువ వేతనానికి పని చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో స్వీపర్ల కుటుంబాలు బతుకుతున్నాయన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.లు 26,000 లు వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.లు 15 లక్షలు, చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, హెల్త్ కార్డులు, తదితర డిమాండ్లతో 89 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. స్వీపర్లను చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదన్నారు. స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి కార్యదర్శి ఖాజా పాషా, జిల్లా నాయకులు, స్వీపర్లు పాల్గొన్నారు.

క్రీడా కారులను ఘన సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని మౌంటెసోరి స్కూల్ కు చెందిన నందిని అనే విద్యార్థిని School Sports Fedaration ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో జిల్లా స్థాయిలో క్రీడకరిణిగా ఎంపిక అయినందున, జిల్లా స్థాయి క్రీడాకారిని సింధు ను కూడా శుక్రవారం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు ఆధ్వర్యంలో క్రీడాకారులు కుమారి నందిని కుమారి సింధు లను స్కూల్ ఆవరణలో శాలువా,పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి,జిల్లా సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్,కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ,టౌన్ యూత్ అధ్యక్షుడు సాయి గౌడ్,జిల్లాసెల్ నాయకులు రాములు యాదవ్,సెల్ జిల్లా నాయకులు సర్వేష్,టౌన్ ఉపాధ్యక్షుడు సునిల్ కుమార్,యువ నాయకులు వినయ్,నాయకులు గంధం పాండు,సిద్ధి అశోక్, ఖాసీం,ప్రధానోపాధ్యాయులు రాజు,ఉపాధ్యక్షుడు సూగురు శివ,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మహిళల ఓట్ల కోసమే ఎన్నికల ముందు రిజర్వేషన్ బిల్లు '

నవతెలంగాణ వనపర్తి

కొన్ని నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున మహిళల ఓట్ల కోసమే చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం వనపర్తి లోని ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. మహిళా బిల్లును తాము సమర్థిస్తున్నామని, రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండటమే గాక బిల్లు ఆమోదానికి తగినంత బలం కలిగి ఉందని, చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికలకు వర్తించేలా బిల్లును ఎప్పుడో తెచ్చే వారన్నారు. తెచ్చిన బిల్లు కూడా 2024 ఎన్నికలో అమలు చేయకుండా 2027 కు వర్తింప చేస్తామనటం ఈ ఎన్నికల్లో మహిళల ఓట్లు దండుకు నేందుకేనని విమర్శించారు. ఇప్పుడు బిల్లు కూడా ఆమోదం పొందినందున 2024 ఎన్నిక ల్లోనే అమలు చేసి రాజకీయ లబ్ది ఉద్దేశం కాదని బిజెపి ప్రభుత్వం నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు ప్రస్తుత బిల్లులో రిజర్వేషన్ కల్పించ లేదని ఇప్పుడు దొర, భూస్వామి, ధనవంతుల భార్యలు ఎమ్మెల్యేలు ఎంపీలు అవుతారని, 80 శాతం ఉన్న దళిత బడుగు బలహీన వర్గాల మహిళలు ప్రస్తుత రిజర్వేషన్ తీరులో చట్ట సభలకు వెళ్లలేరని సవరించాలని డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య నాయకులు జయమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ లెవల్ జూనియర్ ఫుట్బాల్ జట్టుకు పెబ్బేరు యువకుడి ఎంపిక



పెబ్బేరు : మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్లో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్న నేషనల్ లెవెల్ జూనియర్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ కు పెబ్బేరుకు చెందిన యువకుడు పరమేశ్వర్ ఎంపికైనట్లు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. కృష్ణకుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ పోటీలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి ఒక్క క్రీడాకారుడే ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ను ఎస్ జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఫుట్ బాల్ సంఘం జిల్లా సెక్రటరీ నందిమల్ల తిరుపతి, కోశాధికారి అప్సర్, కోచ్ లు, పీ డీలు రాజేందర్, నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

వనపర్తి : ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరలో రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నందున పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ రాధాకృష్ణమూర్తి కి ఆదేశించారు. సూపరింటెండెంట్ రాధాకృష్ణమూర్తి, డిఈఈ నాగేశ్వరావు, ఏఈ కృష్ణయ్య, కాంట్రాక్టర్, డిఎంఓ స్వరణ్ సింగ్, మార్కెట్ సెక్రెటరీ లక్ష్మయ్య తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఎల్ఐసీ డెవలప్ మెంట్ ఆఫీసర్కు ఘన సన్మానం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ కు చెందిన .భగవంతు ఎల్ఐసీ డిపార్ట్ మెంట్ లో డెవలప్మెంట్ ఆఫీసర్గా ప్రభుత్వ ఉద్యోగం పొందినందుకుగాను, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన ఇంటికి వెళ్లి శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు,జిల్లా సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్,జిల్లా సెల్ నాయకులు రాములు యాదవ్,జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్,టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్,కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ,టౌన్ యూత్ అధ్యక్షుడు సాయి గౌడ్, నాయకులు వినయ్,గంధం పాండు,సిద్ధి అశోక్,బొట్టు శ్రీను,ఖాసీం, రాములు, మాందాపురం భగవంతు,కాంగ్రెస్ పార్టీ మహిళలు పాల్గొన్నారు.

గ్రామ అంశాలపై రికార్డులు సక్రమంగా ఉండాలి:డీపీఓ

నవతెలంగాణ- మదనాపురం

గ్రామంలోని అభివృద్ధితో పాటు ఇతర అంశాలపై రికార్డులు సక్రమంగా ఉండాలని వనపర్తి జిల్లా పంచాయతీల అధికారి సురేష్ కుమార్ తెలిపారు.మదనాపురం మండలంలోని రామన్ పాడ్ గ్రామాన్ని శుక్రవారం సందర్శించి వసతులతో పాటు అభివృద్ధిని పరిశీలించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులని తనిఖీ చేసి పలు వివరాలపై స్థానిక పంచాయతి కార్యదర్శి శిరీషను అడిగారు.పారిశుధ్యం లోపించకుండా స్వచ్ఛతను పాటించాలని సూచించారు.ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ సమస్యలను పరిష్కరించాలని డిపిఓ సురేష్ వెల్లడించారు.ఎప్పటికప్పుడు అన్ని వివరాలను రికార్డులో పొందు పరచాలన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేందర్,ఎంపీఓ పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి మండపాల వద్ద అన్నదానం



వనపర్తి : వనపర్తి పట్టణంలో రామ్ నగర్ కాలనీ ఏ సంతోష్ కుమార్ యాదవ్ నివాసం దగ్గర ఏర్పాటుచేసిన విగ్రహం మండపం వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, జర్నలిస్ట్ అశోక్ కుమార్, నాగులపల్లి రాము, గిరిజన సంఘం వెంకటేష్ నాయక్, చిన్న జాంగిర్ నాయక్, సురేందర్ గౌడ్, వినాయక మండపం ఆర్గనైజర్స్ చరణ్, రాము,చింటూ,లోకేష్, శివ, బిట్టు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కేంద్రంలోని పెబ్బేరు రోడ్డులోని మహేంద్ర ట్రాక్టర్ షోరూంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం మండపం దగ్గర నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షోరూం మేనేజర్లు విష్ణువర్ధన్ రెడ్డి, నందిమల్ల విజయ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలును నిర్వహించి, అన్నదానం చేశారు.

గోపాల్ పేట్ మండలానికి 15 కుట్టు మిషన్లు

రేవల్లి : గోపాల్ పేట్ మండల మొత్తంలో నిరు పేదలకు చెందిన ముస్లింలకు శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో 15 కుట్టు మిషన్లు మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య తిరుపతి యాదవ్, జెడ్పిటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, వాయిస్ ఎంపీపీ చంద్రశేఖర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోదండం, సర్పంచ్ శ్రీనివాసులు, కో ఆప్షన్ కాశీనాథ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ 3
నాగర్ కర్నూల్
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



అచ్చంపేట : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్ డిమాండ్ చేశారు. శుక్రవారం అచ్చంపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థు లు ఒక్కరోజు ఫీజు దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న స్కాలర్షిప్‌లకు సంబంధించిన బకాయిలు రూ.5000 కోట్లు విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్‌లకు సంబంధం లేకుండా కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వాలని, పెంచిన ధరలు అనుకూలంగా స్కాలర్షిప్ కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్‌లు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఛలో అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు పి.అఖిల్, డివిజన్ కమిటీ సభ్యులు వెన్నెల, అనూష, రాకేష్, రాజేష్ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీల స్ఫూర్తితో గ్రామాలు అభివృద్ధి చెందాలి

◆ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

కందనూలు : ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాల రూపురేఖలు మారతాయని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2023'లో ఎంపికైన 15 ఉత్తమ పంచాయతీల సర్పంచులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలను శుక్రవారం అందజేసి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మానించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీల స్ఫూర్తితో మిగిలిన గ్రామాల్లో అన్ని విధాల అభివృద్ధి చేపట్టాలన్నారు. జిల్లాలోని 461 పంచాయతీల్లో మూడు విభాగాల్లో పురస్కారాలకు గ్రామాల్ని ఎంపిక చేశారన్నారు. 2వేల లోపు, 2 నుంచి 5 వేలు, 5 వేల కన్నా ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీల్లో పారిశుద్ధ్యం, ఘన, ద్రవ వ్యర్థాల సేకరణ, ఓడీఎఫ్ ప్లస్ విభాగాల్లో సాధించిన ప్రగతి ఆధారంగా పురస్కారాలు అందజేసినట్లు అదనపు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 15గ్రామ పంచాయతీలు అవార్డులు సాధించడం సంతోషంగా ఉందని, అందుకు కృషి చేసిన సర్పంచులు, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటనలు చేసేటప్పుడు పచ్చదనం పరిశుభ్రతపై అధిక ప్రాధాన్యత వచ్చేలా తమ పర్యటనలో ఉండాలన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'స్వచ్ఛతా సేవ' గోడపత్రికలను ఆవిష్కరించారు. 15 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు. కార్య క్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి నర్సింగ్‌రావు, 15గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీవోలు ఎంపీఓలు పాల్గొన్నారు.



రేవల్లి గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు..

ఊరుకొండ : జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుసు ఎంపికలో భాగంగా మండలంలోని రేవల్లి గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల మండల అధికారులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రేవల్లి సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడుకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్యను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుతో పాటు పూలమాలలు, శాలువాలతో అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నర్సింగ్ రావు, డీపీఓ కృష్ణ, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, పాల్గొన్నారు.



జిల్లాలో అవార్డు సాధించిన గ్రామ పంచాయతీలు

కేటగిరీ-1లో(2వేల లోపు జనాభా కేటగిరీలో) జీడిపల్లి(కల్వకుర్తి), నల్లవెల్లి(నాగర్‌కర్నూల్), అల్లాపూర్(తాడూర్), అప్పాజీపల్లి(తిమ్మాజిపేట), రేవల్లి(ఊరుకొండ), కేటగిరీ-2(2వేల నుంచి 5వేల జనాభా) అంబటిపల్లి(లింగాల), బావాజీపల్లి(తిమ్మాజిపేట), డిండి చింతలపల్లి(వంగూర్), గౌరెడ్డిపల్లి(తెలకపల్లి), కోడుపర్తి (తిమ్మాజిపేట), కేటగిరీ-3(5వేల జనాభా కంటే ఎక్కువ) సింగోటం (కొల్లాపూర్), నంది వడ్డేమాన్(బిజినపల్లి), లింగాల(లింగాల), పెంట్లవెల్లి(పెంట్లవెల్లి), కొండనా గుల(బల్మూర్) గ్రామాలు జిల్లాస్థాయిలో అవార్డులు సాధించాయి.

ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట : నాగం

◆ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పరిశీలించిన నాగం
◆ 20శాతం కూడా పూర్తికాని ప్రాజెక్టును ఎలా ప్రారంభించారు?
◆ ఎన్నికల కోసమే హడావిడిగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం

కందనూలు : ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి డా.నాగం జనార్దన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి నాగం జనార్దన్ రెడ్డి నార్లాపూర్ వద్ద ఇటీవల ప్రారంభించిన డెలివరీ సిస్టర్న్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20శాతం కూడా పూర్తికాని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఎలా ప్రారంభించారని కేసీఆర్‌ను నిలదీశారు. డిస్ట్రిబ్యూటరీ కాలువలకు ఇంకా టెండర్లు పిలవడం కూడా పూర్తి కాలేదన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రాజెక్టు పూర్తి అయినట్లు నమ్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తూతూమంత్రంగా రెండు, మూడు గంటలు మాత్రమే నడిపి పాలమూరు సస్యశ్యామలం అయిందని గొప్పలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒక మోటారును ఆన్ చేస్తే పండుగ కాదని..



పంట పొలాలకు ఎత్తిపోతల నీరు అందినప్పుడే రైతన్నలకు అసలైన పండుగ అని చెప్పుకొచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఎల్లూరు వద్ద పంపు మోటార్లు పాడవడానికి అసలు కారణం.. నార్లాపూర్ వద్ద అండర్ గ్రౌండ్ పంప్ హౌస్ నిర్మించడమేనని చెప్పుకొచ్చారు. కృష్ణా జలాల విషయంలోనూ ప్రభుత్వ వైఖరిని నాగం ఎండగట్టారు. రాష్ట్రానికి 574 టీఎంసీల వాటా దక్కాల్సి ఉండగా.. 299 టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్ ఎలా సంతకం పెట్టారని దుయ్యబట్టారు. ఒకవేళ సరైన వానలు పడకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు సాగు గోసలు ఎదుర్కోవాల్సి వస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు.



రైతులకు వీలైనంత త్వరగా నీటిని అందించి వారి వెతలను తీర్చాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు రెండు, మూడో పంప్‌లు నడవడం లేదని ఆయన గుర్తుచేశారు. పంప్‌లు రిపేర్ అయి నట్లు చెప్పారు. ప్రాజెక్టు విషయంలో సరైన ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వానికి, ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నేతలకు లేదని ఎండగట్టారు. తాను ఈ ప్రాజెక్టు విషయంలో గతంలో అసెంబ్లీలో పలు మార్లు మాట్లాడినట్లు గుర్తుచేశారు. ఎవరూ తను చెప్పిన ప్రణాళికను పట్టించుకోలేదని ఫలితంగా రైతులకు నష్టం జరిగే చర్యలకు పూనుకున్నారని ఆరోపించారు. కల్వకుర్తి ప్రాజెక్టు దిగువ సాగుచేస్తున్న రైతులకు ఎన్ని రోజుల్లో నీళ్లను విడుదల చేస్తారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ మెంబర్ బాలా గౌడ్, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమాజి పేట్ పాండు, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షుడు కోటయ్య, తాడూరు మండల అధ్యక్షుడు ఐతొల్ లక్ష్మయ్య తెలకపల్లి మండల అధ్యక్షుడు సంతోష్ రావు, బిజినపల్లి మండల అధ్యక్షుడు మిద్దె రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు పనిభారం తగ్గించాలి : సీఐటీయూ



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ అంజనమ్మ, జయమ్మ, యాదమ్మ, విజయలక్ష్మీ, సుచిత్ర, రజియా, సువర్ణ, కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి, భాగ్యమ్మ, అలివేల, జయమ్మ పాల్గొన్నారు.

వంగూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడి సెంటర్‌లను తెరవడం సరియైన పద్ధతి కాదని అంగన్వాడీ టీచర్లు మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనసూయ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు.

తెలకపల్లి : వేతనాల పెంపు ఉద్యోగ భద్రత క్రమబద్ధీకరణ పని భారం తగ్గింపు గ్రాడ్యుటి రిటైర్మెంట్



బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో చట్టబద్ధ సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై పోలీసుల నిర్బంధాలను ఆపాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీసుల నిర్బంధాన్ని నిరసిస్తూ అంగన్వాడి ఉద్యోగులు నెహ్రూ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ, జహీరా బేగం, అలివేలుమంగ, అక్బర్, సుకన్య, మంజుల, వసంత, విద్యావతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె 11రోజులు చేరింది. గురువారం అంగన్వాడీల సమ్మెకు సంఘీభావంగా ఆయా సెంటర్లో నిరంతరం సేవలందిస్తున్న గర్భిణీలు, బాలింతలు సంఘీభావం తెలిపారు. సమ్మెలో ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు ఉన్నారు.

కోడేరు : అంగన్వాడి ఉద్యోగులకు సరైన న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు మద్దతు



తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సి.బాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలపీరు, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, శివశంకర్, మాలిక్, స్వామి, సత్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, వరలక్ష్మి, పద్మ డి.లక్ష్మి, భాగ్యలక్ష్మి, కృష్ణమ్మ, స్వాతి పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చెయ్యాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి టి.శిరీష ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు అనసూయ, యూనియన్ మండల నాయకురాలు సుచరిత, సత్యమ్మ, అలివేల, ఊర్మిళ, వెంకటమ్మ, పద్మ, సూర్య, మాధవి పాల్గొన్నారు.

కల్వకుర్తి : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలో





సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

వెల్దండ : అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు మండల ఆశ వర్కర్లు శుక్రవారం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, నిర్మల, రాములమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ , మంగమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ ముందు అంగన్వాడి వర్కర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల, ప్రధాన కార్యదర్శి నిర్మల, అంగన్వాడీ వర్కర్లు జ్యోతి, అలివేల, సులోచన, కృష్ణవేణి, మాధవి, చంద్రకళ, భారతి, జ్యోతి ,విద్యావతి ,లక్ష్మి ,రేవతి, చెన్నమ్మ, శివలీల పాల్గొన్నారు.

25న ఆశావర్కర్ల సమ్మె



వంగూరు : గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఈనెల 25 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరా ములు కోరారు. ఆయన శుక్రవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ సుధాకర్, సూపర్వైజర్ పద్మలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో సేవ చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. సంవత్సరాల తరబడి ఆశ వర్కర్లు వినతి పత్రాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడిలు, కమిషనర్ కార్యాలయాలు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, టీఏడీఏలు ఇవ్వాలని 32 రకాల రికార్డులు సరఫరా చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈనెల 24 వరకు సమస్యలను పరిష్కరించకపోతే 25 నుండి సమ్మె చేపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ, ప్రధాన కార్యదర్శి సూర్యకళ, ఉపాధ్యక్షురాలు సుమతమ్మ, మండల నాయకులు లక్ష్మమ్మ, మాధవి, వసంత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఈనెల 25 నుంచి సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చేయనున్నట్లు జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తమ సమస్యల వినతి పత్రాన్ని, సమ్మె నోటీసును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్‌కు ఆశా వర్కర్లు అందజేశారు. కార్యక్రమంలో పిహెచ్సి అధ్యక్షురాలు రాణి, కరుణ, మల్లేశ్వరి, తిరుపతమ్మ , సరిత, సమీనా, రేవతి , శంకరమ్మ , పల్లవి, సైదమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు పిక్సడ్ వేతనం పారితోషికం ఇవ్వడం సరైంది కాదని లక్ష్మి ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. గురువారం ప్రాథమిక వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోద, రమాదేవి, రాధ, విజయ, పేంటమ్మ, చిట్టెమ్మ, బాలమ్మ, పద్మ అలివేలు తిరుపతమ్మ వున్నారు.

కోడేరు : సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25 నుంచి సమ్మె చేస్తున్నట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఎవరు లేకపోవడంతో స్టాఫ్ నర్స్ పద్మకు సమ్మె నోటిస్ ఆశా కార్యకర్తలు అందజేశారు. కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, శ్యామలమ్మ, జ్యోతి, మహేశ్వరి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ ఉన్నారు.

జర్నలిస్టులను కించపరిస్తే సహించేది లేదు

కందనూలు : జర్నలిస్టులను కించపరిచే విధంగా ఎవరు వ్యవహరించిన ఉపేక్షించేది లేదని జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు అహ్మదుల్లా ఖాన్, చంద్రశేఖర రావులు హెచ్చరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఓ నకిలీ డాక్టర్ మరో మున్సిపల్ కౌన్సిలర్‌తో కలిసి తమ అక్రమాలను బయటపెడుతున్నారన్న అక్కసుతో నిజాయితీగా వార్తలు రాస్తున్న జర్నలిస్టులను అభాసుపాలు చేయాలన్న దుర్బుద్ధితో పోస్టింగ్‌లు పెడుతూ కించపరిస్తే ఎంత మాత్రం సహించబోమన్నా రు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో వీడియో జర్నలిస్టులు, కేబుల్ టీవీ ఛానల్ జర్నలిస్టులు, యూట్యూబ్, జర్నలిస్టులు ముక్తకంఠంతో ఇలాంటి చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులంతా సీఐ విష్ణు వర్ధన్ రెడ్డిను కలిసి సంఘటనను వివరించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిని, చేయించిన వారిపై సోషల్ మీడియాలో జర్నలిస్టులకు వ్యతిరేకంగా పోస్టింగ్లను ఫార్వర్డ్ చేసిన వారి పట్ల చట్టరీత్యా చర్యలు



తీసుకోవాలని సిఐని కోరారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో ప్రత్యక్ష కార్యాచరణను ప్రకటించి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కేబుల్ టీవీ ఛానల్స్ జర్నలిస్టులు,యూట్యూబ్ జర్నలిస్టులు, ఫోటో వీడియో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

28 నుంచి మధ్యాహ్న భోజనం కార్మికుల సమ్మె

కల్వకుర్తి టౌన్ : ఈనెల 28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కల్వకుర్తి ఎంఈఓ కార్యాలయ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు.

కందనూలు : జిల్లా కేంద్రంలో పాత మార్కెట్ యార్డ్‌లో వినాయకునికి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, తెలంగాణ మధ్యాహ్నం భోజన కార్మికుల జయమ్మ, ఎల్లమ్మ మణెమ్మ పార్వతమ్మ, నాగమ్మ శివమ్మ, సుజాత, అలివేల, మణెమ్మ, సవేరా బేగం పాల్గొన్నారు.

తిక్కయ్య అంతిమ యాత్రలో కాంగ్రెస్ నాయకులు

కోడేరు : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిగల్ల తిక్కయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. కోడేరు మండల కాంగ్రెస్ నాయకులు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శాంతయ్య కోడేరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ కుమార్, కోడేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుపుల నాగేంద్రం, ఎల్లారెడ్డి, వెంకటరెడ్డి, రఘు పాల్గొన్నారు.

గణనాథునికి ఘనంగా పూజలు...

ఊరుకొండ : ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి శివ సాయి రైస్ మిల్ యజమాని పాపిశెట్టి చంద్రమోహన్ మరియు గ్రామస్తులు, యువకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాపిశెట్టి చంద్రమోహన్, శంకర్, జ్యోతి, శ్రీవిద్య, సునీత, వినయ్, హాసిని, పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టాలి

కందనూలు : మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కోకన్వీనర్ దశరథ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్లో షెడ్యూల్ కులాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టాలని కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ముట్టడి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌటా కాసిం, ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ కరివెళ్ల దశరథం మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ బుక్కాపురం మహేష్ మాదిగ, తోకన్వీనర్ కురుమయ్య, జిల్లా కో ఇన్చార్జి భరత్ రమేష్ అగ్రస్వామి, రాజమౌళి నాగన్న రాజు ఆంజనేయులు సురిగిరి శ్రీనివాస్ రాముడు, కృష్ణయ్య శీను హుస్సేను రాంప్రసాద్ కృష్ణయ్య చంటి బన్నీ ప్రసాద్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చలర్‌ల రాష్ట్ర అధ్యక్షులుగా కోర్ర ఈశ్వర్‌లాల్

అచ్చంపేట : గెస్ట్ లెక్చలర్‌ల రాష్ట్ర అధ్యక్షులుగా కొండనాగుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కోర్ర ఈశ్వర్ లాల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల సమావేశంలో నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గేస్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గేస్ట్ లెక్చర్స్‌ను కాంట్రాక్టు ఉద్యోగులుగా కన్వర్ట్ చేయడం లేదా రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆహార అనుబంధ సంస్థ స్థాపన శిక్షణ

బిజినేపల్లి : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెంలో ఆహార అనుబంధ సంస్థ స్థాపన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కూరగాయలలో విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టి ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం పాలెం పెరటి తోటలో కూరగాయల పెంపకం ప్రాముఖ్యతను వివరించారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళలకు ఎటువంటి వ్యాపారాలు చేసుకోవడానికి ఆర్థిక స్థిరత్వాన్ని కల్పిస్తున్నారనే విషయాలు డిఆర్డీఏ ఏపీడి శ్రీనివాసులు వివరించారు కార్యక్రమంలో డిఆర్డీఏ ఏపీఎం సుధాకర్ కళాశాల బృందం పాల్గొన్నారు.

రాజ్‌బోడపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

తిమ్మాజిపేట : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తన ఉన్నత పదవికి రాజీనామా చేసి, కాన్షీరాం కలలు కన్న బహుజన రాజ్య నిర్మాణానికి బాటలు వేస్తున్న, డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌పై రాజుబోడ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాజుబోడపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీదింటి సురేందర్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్ల రాజు, బహుజన వికలాంగుల మండల అధ్యక్షులు మీసాల కూర్మయ్య, రవి శంకర్, సుదర్శన్, నరసింహ, అశోక్, శేఖర్, బాలేష్ వున్నారు.

వంగూరు : బహుజనుల కోసం పోరాటం చేస్తున్న ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పై అనిచిత్త వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ అన్నారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంల బీఎస్పీ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ జాకీర్, మండల అధ్యక్షులు నారిమళ్ళ శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, సోషల్ మీడియా రవి, చింతపల్లి అధ్యక్షుడు వాసు చారి, అంజి పాల్గొన్నారు.

కంప్యూటర్ ఏర్పాటుకు లక్ష విరాళం

కల్వకుర్తి : పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో కంప్యూటర్ సామాగ్రి ఏర్పాటు కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో పాఠశాల నిర్వాహకులకు శుక్రవారం లక్ష రూపాయల విరాళం అందజేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు చేన్న కిషన్ రెడ్డి, ప్రశాంత్ నర్సింగ్ హోమ్ వ్యవస్థాపకులు డాక్టర్ దామోదర్ రెడ్డి తదితరులు సమకూర్చిన లక్ష రూపాయల విరాళాన్ని పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

'రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు ఇంకెన్నేళ్లు'

అచ్చంపేట : రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు ఇంకెన్నేళ్లని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మహేష్ అన్నారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో రాస్తోరోకో నిర్వహించారు. కార్యక్రమంలో ధర్నాలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశిం, జీలకర సాంబశివ రావు, గుద్దటి ప్రవీణ్, ఏడెల్లి ఆంజనేయులు, కొయ్యల వెంకటయ్య, రాజు మహిళా నేత నందిని ఉన్నారు.

మంత్రిని కలిసిన అజిలాపూర్ గ్రామస్తులు

వెల్దండ : డిండి నార్లాపూర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వెల్దండ మండల పరిధిలోని అజలాపూర్ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిశారు. మంత్రిని కలిసిన వారిలో అజిలాపూర్ టిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, రైతులు ఎండి.సర్దార్, వడ్ల వెంకటయ్య ఉన్నారు.

కల్వకుర్తిలో దంచి కొట్టిన వర్షం



కల్వకుర్తి : పట్టణంలో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో వర్షం దంచి కొట్టింది. దాదాపు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలని జలమయం అయ్యాయి. పట్టణంలోని గాంధీ నగర్ కాలనీతో పాటు ఒకటో వార్డులో ఇళ్ల మధ్యల వరద నీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తిలో అత్యధికంగా 80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కల్వకుర్తి నుంచి ఎల్లికల్ వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరుతో పాటు డ్రైనేజీ వాటర్ ఉధృతంగా ప్రవహిస్తునడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకటవ వార్డులో నివాసాల మధ్య వరద నీరు నిల్వ ఉండడంతో ఆ కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. వివిధ పార్టీల నాయకులు ఆయా కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.

ఆలయ అభివృద్ధికి తోడ్పడాలి

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని నాయనోనిపల్లి దేవాలయంలో వెలసిన మైసమ్మ దేవాలయం అభివృద్ధికి నూతన ఆలయ పాలక మండలి సభ్యులు తోడ్పడాలని దేవాలయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం మైసమ్మ దేవత ఆలయ నూతన పాలక మండలి సభ్యులను ప్రకటించింది. కార్యక్రమం మైసమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో ఈవో రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన పాలక మండలి సభ్యులైన వి.సుజీవన్ రావ్, సి తిరుపతి రెడ్డి, జి సరోజ, ఎం బక్కయ్య, కే మాసయ్య, వి రాజేశ్వర్ రెడ్డి, కె రమేష్, వి జగదీశ్వర్ రెడ్డి, సి వెంకటస్వామి, కె అశోక్ రెడ్డి, కే బంగారయ్య, ఏ ఉమేష్, జగదీశ్వర్, రాములతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రంగారావు, సిబ్బంది మారుతీ రావు, జగన్, అలాగే మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిల్లిగుంట నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, వైస్ చైర్మన్ రాము యాదవ్, పెద్ద కారు పాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, విష్ణువర్ధన్ యాదవ్, మోహన్ రెడ్డి, ప్రేమ్ రాజారావు, పాండు బాలస్వామి , గండు శేఖర్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోండి

కందనూలు : ఓపెన్ స్కూల్ విద్యావిధానం ద్వారా పదో తరగతి, ఇంటర్ చదివే అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు సూచించారు. శుక్రవారం ఆయన పోస్టర్లు ఆవిష్కరించడమే కాక నాగర్‌కర్నూల్ పట్టణంలోని వివిధ దుకాణాలు, కూరగాయల దుకాణాల్లో పనిచేస్తున్న నిరక్షరాస్యులైన ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం నాగరాజ్ మాట్లాడుతూ మధ్యలో చదువు మానివేసిన వారే కాకుండా ఉన్నత చదువుపై ఆసక్తి ఉన్న వారు ప్రవేశాలు పొందాలని తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్ణీత అపరాధ రుసుముతో దరఖాస్తు చేసు కునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగాలు తమ పదోన్నతులకై ఇంటర్ పూర్తి చేసుకోవాలని, చదువుకు దూరమైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు ఉన్నారు

వినాయకులను దర్శించుకున్న సింగోటం రామన్న

నవతెలంగాణ-కోడేరు

మండలంలోని జనుం పల్లి గ్రామంలోని వినాయక మండపాల ను సింగోటం రామన్న సందర్శించి దర్శించుకున్నారు. ప్రతి వినాయక బృందాని కి రూ5వేలు వినాయక చవితి విరాళంగా అందించారు. అంతకుముందు ఆయా వినాయక మండపాలకు చెందిన నాయకులు సింగోటం రామన్నకి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సాయిలు, సత్యం, నాగరాజు, శ్రీకాంత్ , సందీప్ యాదవ్, మూర్తి ,సాయి, నరసింహా యాదవ్, గణేష్ ,శివ, మురళీ, మొహమ్మద్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : బీఎస్ఎఫ్

కందనూలు : జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, విజేత జూనియర్ కళాశాలలో బీఎస్ఎఫ్ కమిటీ వేశారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద, విద్యార్థులు పీజీ, డిగ్రీ, బీఈడీ, ఇంజనీరింగ్ కోర్సులు, వివిధ వృత్తివిద్య కోర్సులు చదివి ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక చదివినపట్టా సర్టిఫికెట్లను చేత పట్టుకొని ఫుట్పాత్లో వెంబడి తిరుగుకుంటూ చివరికి ఏమి తోయక చాలామంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బహుజన కళావేదిక జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి శ్రీకాంత్, బిఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎస్ సురేష్, సురేష్ బీమ్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
శనివారం 23 సెప్టెంబర్ 2023

ఎల్ఓసీ అందజేత



జోగులాంబ గద్వాల : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3లక్షల రూపాయల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గద్వాల టౌన్ గంజిపేట చెందిన షోహైబ్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయని నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన



జోగులాంబ గద్వాల : డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా వైద్యారోగశాఖ అధికారి డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద శుక్రవారం పాపులేషన్ బేస్డ్ స్క్రీనింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నకు స్టేట్ డబ్ల్యూహెచ్ఓ సీవీహెచ్ ఓ డాక్టర్ అబ్దుల్ వాసె సార్ ఇట్టి ప్రోగ్రామ్ నకు స్టేట్ నుంచి స్పెషల్ గా ప్రోగ్రామ్‌నకు విచ్చేసి స్క్రీనింగ్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు మాస్టర్ ట్రైనర్ డాక్టర్ ప్రసూన క్యాన్సర్ (స్క్రీన్) ట్రైనింగ్ ఇస్తున్నారు.. ఈ కార్యక్రమానికి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు స్టాప్ నర్సులు , ఫిమేల్ హెల్త్ సూపర్వైజర్లు ట్రైనింగ్‌కు వచ్చారు. మధ్యాహ్నం భోజనానంతరం పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద దీటీమ్ఘర్ ఝఅషెవతీ డ జవతీజఋఝశ్రీ ఝఅషెవతీపై డాక్టర్ ప్రసూన రాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు మెడికల్ ఆఫీసర్‌లు, స్టాఫ్‌నర్సులకు .. స్క్రీనింగ్ విధానం పై.. అవగాహన కల్పించారు. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ , మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



మల్దకల్ : మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ సీటు సాధించిన హెచ్. నవీన్‌ను మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి అభినందించి శాలువాతో సన్మానించారు. మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన హెచ్.నాగరాజు , పద్మమ్మ ల కుమారుడు నవీన్ మెడిసిన్ ఫలితాల్లో ర్యాంకు సాధించి జిల్లాలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. శుక్రవారం డీకే బంగ్లాలో మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిగా చదువు కొని గ్రామానికి గద్వాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. విద్యార్థి చదువుల నిమిత్తం రూ.21,000 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణ రెడ్డి ,అమరవాయి మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎల్కూరు శ్రీనివాస్ రెడ్డి మల్దకల్ మండలం ఎస్సీ మోర్చా బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్ బోడా పై కఠిన చర్యలు తీసుకోవాలని

అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



అలంపూర్ : కాంగ్రెస్ అనుచరుడు రాజ్ బోడ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఆ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ తెలంగాణలో బీఎస్పీ బలపడుతున్న తరుణంలో అమెరికాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుచరుడు రాజ్ బోడా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.ప్రజల్లో బీఎస్పీ కి రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక, ఆగ్రహంతో చెందినవారు కుట్రలు చేసి ప్రవీణ్ కుమార్ గౌరవానికి భంగం కలిగించే విధంగా రాజ్ బోడా చేత ఆధారం లేని ఆరోపణలు చేయించారని అన్నారు. వెంటనే రాజ్ బోడాపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అలంపూర్ మండల అధ్యక్షుడు సురేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సమాని సుంకన్న తదితరులు ఉన్నారు.

గణేష్ నిమజ్జనంను

ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ



మల్దకల్ : మండలంలో గణేష్ నిమజ్జనంను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై కళ్యాణ్ రావు పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయకులను తరలించే సమయంలో డీజేలను వినియోగించరాదని పేర్కొన్నారు. శోభయాత్ర నిర్వహించే సమయంలో విగ్రహాలు విద్యుత్ తీగలు తగలకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని, నిమజ్జనం చేసే ప్రదేశాలకు చిన్న పిల్లలను తీసుకువెళ్లరాదని సూచించారు. ప్రమాదవశాత్తు ఏదైనా అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిబంధనలను అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సృజనతో కలిసి (డ్రగ్స్) మత్తు పదార్థాల నిర్మూలన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో గంజాయి హెరాయిన్ తదితర మత్తు పదార్థాలను గుర్తించి జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు నిర్వహిస్తే అట్టి విషయాన్ని ఎక్సైజ్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా గ్రామాలలో కళాజాత బృందాలచే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డీ ఓ చంద్రకళ, ఎం డీ జాకీరుద్దీన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డీ వై. ఆర్ ఓ, డాక్టర్ జీ రాజు , పటేల్ బానోత్ ఎక్సైజ్ సీఐ, మహ్మద్ రఫీ షేక్ డ్రగ్ కంట్రోల్, మహమ్మద్ సిరాజుద్దీన్ డీఈవో, ఎస్ ముషాహిద డబ్లు సీడీ, గోవింద్ నాయక్ డీపీఓ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయండి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతు రుణమాఫీ ప్రక్రియ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం ధరూర్ లోని ఏపీజీవీ బ్యాంకు సందర్శించి రైతు రుణమాఫీని పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంకు పరిధిలో 1388 మందికి రుణమాఫీ వర్తించగా వారికి రుణమాఫీ అయిందా లేదా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి రైతులు రుణమాఫీకి వస్తే వారికి మాఫీ అయిందా లేదా వివరాలు తెలియజేయాలన్నారు. కొత్తగా రుణం పొందాలనుకుంటే రైతులకు రుణం అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి రైతు రుణమాఫీ గురించి వివరించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని బ్యాంకు మేనేజర్ ని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గద్వాలలోని ఎస్బిఐ బ్యాంకును సందర్శించి రుణమాఫీ వివరాలు తెలుసుకున్నారు. ఎస్బిఐ బ్యాంక్ పరిధిలో 998 మందికి రుణమాఫీ కాగా 254 మందికి క్లియర్ చేశారు. మిగతా వారికి నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి, డి ఏ ఓ గోవింద నాయక్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రతన్ కుమార్, గద్వాల్ ఎస్ బి ఐ మేనేజర్ కుమార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

యూరియా అందుబాటులో ఉంచండి ..

రైతులకు అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పీఏసీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ ధరూరు మండలంలో పీఏసీఎస్ ఆంటే సింగల్ విండో ద్వారా యూరియా సప్లై పై వాకౌ చేశారు. అయితే యూరియా అక్కడ గౌండ్ స్టాకు 455 బస్తాలు కాగా ఈ పాస్ మిషన్ స్టాకు 455 బస్తాలు ఉన్నట్లుగా పరిశీలించారు. దీంతో అక్కడ ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజుతో మాట్లాడుతూ యూరియాని ఎమ్మార్పీ ధరకు అమ్ముతుంటూ లింకు లేకుండా రైతులకు కావాల్సినంత యూరియా అందించాలని ఆదేశించారు.



అలాగే నానో యూరియా పై కలెక్టర్ వివరిస్తూ నానో యూరియా వాడడం వల్ల మీకు ట్రాన్స్పోర్ట్ తగ్గడమే కాకుండా వాడకం కూడా చాలా సులభంగా ఉంటుందని అన్నారు. అలాగే ధర కూడా దాదాపుగా రూ. 35 నుంచి 45లు వరకు తక్కువగా ఉంటుందని , ఒక 500 బాటిల్ 45 కిలో గ్రాముల యూరియా బస్తాతో సమానంగా ఉంటుందని తెలిపారు. రైతులు విధిగా ఇప్పటినుంచి నానో యూరియాని వాడి తమకు ఉన్నటువంటి ఇబ్బందులను తగ్గించుకొని లాభాలు పొందాలని సూచించారు. అనంతరం సీడ్ పత్తి రైతులు జోయ రఘు ధరూర్‌లో రెండు ఎకరాలలో సాగు చేస్తున్న సీడ్ పత్తి సాగు వివరాలు, వాటిలో ఉన్న సాధకబాధకాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పత్తి పొలాల్లో బాల కార్మికులను పెట్టకుండా చూడాలన్నారు. ఇంకా వ్యవసాయపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే వ్యవసాయ శాఖ లేదా కంపెనీ వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీ ఎం అయ్యప్పరెడ్డి, డీ ఏ ఓ గోవింద నాయక్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం ..

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని చేనేత కార్మిక సమస్యలపై మాస్టర్ వీవర్లు,చేనేత కార్మిక సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మగ్గం రుణాలు, వాటి సబ్సిడీపై వివరించారు. చేనేత మిత్ర ఆకౌంటుకు చేనేత కార్మికుల ఈ కేవైసీ ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికుల పెన్షన్, స్కిల్ డెవలప్మెంట్, సమగ్ర ట్రైనింగ్, లోన్ వీవర్ డీటెయిల్స్ చర్చించారు. వీటిని త్వరత గతిన అమలు చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికుల సందేహాలను నివృత్తి చేశారు. చేనేత కార్మికుల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత, జౌళిశాఖ పి.గోవిందయ్య, ఎల్‌డీఎం అయ్యప్ప రెడ్డి, ఏ డీ ఒ లు రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్, సీడీఓ మహేష్, మాస్టర్ వీవర్ అసోసియేషన్ సభ్యులు అక్కల శ్రీనివాస్, అక్కల శాంతారాం, సురేష్, కార్మిక సంఘ నాయకులు నాగరాజు, భీమేష్, జయశంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం



మల్దకల్ :మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వై. రాజారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల సమావేశంలో అధికారులు మండలంలోని కొనసాగుతున్న అభివృద్ధి పురోగతిని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు..తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను కేటాయించారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి, పొడి చెత్త, హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలను సర్పంచులు పంచాయతీ సెక్రెటరీ ఒక నివేదిక రూపంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని జిల్లా విద్యుత్ శాఖ అధికారితో మాట్లాడి త్వరగా పూర్తిచేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీలలో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరఫున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో అన్ని సౌకర్యాలతో రైతు వేదికలు, బస్తీ దవఖానా , ఏర్పాటు చేసితెలంగాణ గ్రామాలను ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు, అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఆదర్శ గ్రామాలుగా మారుతాయన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ని, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న,ఎంపీడీవో జి. కృష్ణయ్య, తహసీల్దార్ హరికృష్ణ, సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, ఎంపీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏపీఎం సాంబశివ, వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్, విద్యుత్ శాఖ ఏఈవో చంద్ర ప్రసాద్, సూపర్వైజర్ నాగరాజ్, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతో ..



ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి

గట్టు : అందరి భాగస్వామ్యంతో ప్రణాళికను రూపొందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో అస్పిరేషన్ బ్లాక్ చింతల్ చిరాగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా భారతదేశంలో 500 మండలాలను నీతి ఆయోగ్ ద్వారా గుర్తించబడి వాటిని అభివృద్ధి పథంలో కోసం గట్టు మండలంలో ఆలోచన శిబిరాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం కంటే ముందు మన మండల స్థాయి అధికారులు జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో రెండు రోజుల పాటు శిక్షణ తీసుకున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయి ఆలోచన శిబిరాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం మండల పరిషత్ అధ్యక్షుడు విజయ్, వైస్ ఎంపీపీ సుమతి రామాంజనేయులు , ఎంపీడీవో, చెన్నయ్య , మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు , సర్పంచులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గూట విజయ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గూట విజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ ,ఎమ్మెస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన, ప్రదర్శన, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి అధికారం చేపట్టినప్పటికీ ఇప్పటివరకు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు ఒక్కరోజే మిగిలిందని, తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని, అవసరమైతే పార్లమెంట్ సమావేశాలు పొడిగించి ఇప్పుడు హామీ ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదించటానికి కలిసి రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన ఎంపీలు, ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ...వర్గీకరణ బిల్లును వచ్చేలా ఒత్తిడి ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రంలో మూడు పార్టీలను బొందపెడతామని హెచ్చరించారు. ఆయా పార్టీల నాయకులను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా 'గ్రీన్ డే'



మల్దకల్ : మండల కేంద్రంలోని హర్షిత టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రీన్ డే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ వైస్ పర్సన్ సరిత హాజరై.. "గ్రీన్ డే" సందర్భంగా పాఠశాల ఆవరణలో జెడ్పీ వైస్ పర్సన్ పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ పర్సన్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, భవిష్యత్ తరాల బాగుకోసం, ప్రకృతి పట్ల అవగాహనతో మొక్కలు నాటి ప్రారంభించారు.. గ్రీన్ డే ను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీ సరమ్మ గోవిందు,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, కొండపాడు యేసయ్య, సంటెన్న, రాజారత్నం, మధు, దానెల్, స్కూల్ కరస్పాండెంట్ జయానందం, ప్రిన్సిపాల్ శ్వేతారాణి, డైరెక్టర్ రాజశేఖర్ అలాగే పాఠశాలలో ఉన్న టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ పాఠ్యపుస్తకాలు అందించాలని

విద్యార్థుల వేడుకోలు

ఉండవల్లి : పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడిచినప్పటికీ విద్యార్థులకు ఇప్పటి వరకు హిందీ పాఠ్య పుస్తకాలు అందక చదువు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్య పుస్తకాలు అందించలేదు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 'నవతెలంగాణ ' సందర్శించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. హిందీ పాఠ్యపుస్తకాలు అందించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఆ పాఠశాలలో దాదాపు 420 మంది విద్యార్థులు, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. రెగ్యులర్‌గా 250 మంది విద్యార్థులు మాత్రమే హాజరవుతారని ఆ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు వెంటనే హిందీ పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివప్రసాద్‌ను వివరణ కోరగా ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్యపుస్తకాలు రాలేదని , బుధవారం హిందీ పాఠ్య పుస్తకాలు వచ్చాయని త్వరలో విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన కుచినెర్ల గ్రామ నాయకులు



గట్టు : మండలంలోని కుచినెర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీల నాయకులు 70 మంది కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్, జెడ్పీ వైస్ పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుచినెర్ల గ్రామానికి చెందిన పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేయకపోవడం వలన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, తమ ప్రాంతానికి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సందెప్ప ఎంపీటీసీ గీతా, అంజనే యులు, శ్రీనివాస్ గౌడ్,పింటుకుంట జనార్దన్, యుర్రన్ దొడ్డి గోవిందు, ఆనంద్ గౌడ్, చేరిన వారిలో విజ యేంద్ర, జంగిల్,అంజి, లక్ష్మణ్, రాజు, పెద్ద రంగన్న, రాములు, గణేష్, రాము,దేవప్ప,ఉట్టి వీరప్ప, శివ రాజ్, సూరి తదితరులు చేరారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
శనివారం 23 సెప్టెంబర్ 2023

ఆహ్వానించి.. అవమానపరుస్తారా ..?

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గందే అనసూయ విలేకరుల సమావేశం నిర్వహిం చనున్నట్లు సమాచారం ఇచ్చారు. విలేకరులు మధ్యాహ్నం మున్సి పల్ కార్యాలయానికి చేరుకున్నప్పటికీ అక్కడ ఎవ్వరూ లేకపోవడం శోచనీయం. ఆహ్వానించి తీరా అక్కడ చైర్ పర్సన్ ప్రెస్ మీట్ కు రాకపోగా మరోపక్క ప్రెస్ మీట్ క్యాన్సల్ చేసినట్లు కూడా సమాచారం ఇవ్వకపోవడంతో తమను అవమానపరుస్తారా..అంటూ మున్సిపల్ కమిషనర్‌తో విలేకరులు చర్చించారు. మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతుండగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చైర్పర్సన్ భర్త గందే చంద్రకాంత్ అక్కడికి చేరుకున్నారు..విలేకరులకు మున్సిపల్ కౌన్సిల్ సమా వేశాలకు అనుమతి లేదంటారా.. ప్రెస్ మీట్ కు మాత్రమే రమ్మంటారా. ఇదెక్క డి న్యాయం అని కమిషనర్‌ను ప్రశ్నించారు. ఇక నుంచి తమకు మున్సిపల్ సమావేశాలకు అనుమతి లేకుంటే మున్సిపల్‌కు సంబంధించిన వార్తల కవరేజ్ కూడా చేయాల్సిన అవసరం లేదని విలేకర్లు బహటంగానే కమిషనర్‌కు చెప్పారు. ఈ సారీ ప్రెస్‌మీట్‌ను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కేంద్రంలో తనిఖీలు



నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. వినాయక చవితి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండగల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం వివిధ వినాయక మండపాల దగ్గర, మసీదులు, ప్రార్థన మందిరాల దగ్గర బాంబు విచ్ఛిన్నకర పోలీసు బృందం, డాగ్ స్క్వాడ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించిన, అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే సంబంధిత పోలీసు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ అధికారులతో కలిసి బ్యాంకులను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని అకౌంట్లను మాఫీ చేశారని వాటి వివరాలను బ్యాంక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ను సందర్శించి ఇప్పటివరకు 388 రుణమాఫీ చేయడం జరిగిందని, అందులో 66 అకౌంట్లో సంబంధించిన వాటిలో కొందరు చనిపోవడం జరిగిందని, అలాగే కొందరు మైగ్రేట్ అయ్యారని, మరికొందరి వివరాలు సేకరించాల్సి ఉందని బ్యాంకు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. 388 అకౌంటులకు మూడు కోట్ల 11 లక్షలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దామరగిద్ద మండల కేంద్రమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను సందర్శించి రుణమాఫీ ఎదుర్కొంటున్న సమస్యలపై బ్యాంకు మేనేజర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత ఉన్నట్లయితే రుణమాఫీ పూర్తయిన బ్యాంకుల సిబ్బందిని ఇక్కడికి నియమించుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకొని బ్యాంకు వారికి ఇబ్బంది కలగకుండా రైతులకు ముందుగానే సమాచారం అందించి , బ్యాంకుకు చేరుకొని రెన్యూవల్ చేసుకునేటట్లు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారికి కలెక్టర్ సూచించారు. దామరగిద్ద బ్రాంచ్లో రూ.8 కోట్ల 80లక్షలు రుణమాఫీ చేయడం జరిగిందని కలెక్టర్‌కు అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంబడి జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, బ్యాంక్ మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

- ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు



నారాయణపేటటౌన్ : సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం రాబోయే సాధారణ శాసన సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట మండలంలోని జాజాపూర్, అప్పక్ పల్లి, బొమ్మన్‌పాడు, కోటకొండ, అభంగాపూర్, బండగొండ తదితర సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. అలాగే మద్దూరు మండలంలో మన్నాపూర్, నిడ్చింత, రెనివట్ల సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద టాయిలెట్స్, ప్రహరీ, కరెంట్, వాటర్ తదితర వాటిని ముందస్తు అవసరాలు గా అక్కడ లేకుంటే సంబంధిత అధికారులకు తెలిపి వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని రెవెన్యూ, గ్రామ అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో సమస్యత్మక గ్రామాల్లో తప్పకుండా సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలను మోహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలపై పోలీసు అధికారుల పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంతకుముందు ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామం, జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలన్నారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీతో పాటు సీఐలు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్, ఎస్సై లు జయ ప్రసాద్, శ్రీనయ్య, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక అంశాలపై .. అవగాహన పెంచుకోవాలి

- షీ టీమ్ ఇంచార్జ్ ఆర్ఎస్ఐ ఇందిర



నారాయణపేట టౌన్ : విద్యార్థినులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ ఎస్సై ఇందిర పేర్కొన్నారు. ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. శుక్రవారం నారాయణపేట మండలంలోని బోమన్ పాడు జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో షీ టీమ్ ఆర్ఎస్ఐ ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాలపైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. సామాజిక రుగ్మతులైన అంటరానితనం, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, వినయంతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఆ దిశగా విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరైనా వేదింపులకు గురైనా, ఈవ్ టీజింగ్ చేసినా, ర్యాగింగ్ చేసిన అత్యవసర సమయంలో షీ టీమ్ నెంబర్ 87126 70398 సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి మహిళ ఏఎస్ఐ శ్రీదేవి, షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమిన, లయాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్లలో శివాలయం మధ్యలమ్మ దేవాలయాల వద్ద గణేష్ ఉత్సావ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ శెట్టి తో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

- 12వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె
- మాజీ ఎమ్మెల్యే సీతదయాకర్ రెడ్డి మద్దతు

నారాయణపేటటౌన్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీల సమ్మె శుక్రవారానికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీలను వెంటనే పర్మినెంట్ చేయా లని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, జీతం మా త్రం నాలుగేళ్లకు ఐదేళ్లకోసారి గొర్రె తోక అంతా పెరుగు తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువనే ఇస్తున్నామంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11వ పీ ఆర్ సీ లో పేర్కొన్నట్లు కనీస వేతనం ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. 45వ జాతీయ లేబర్ కమిషన్ సిఫారసుల మేరకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్లు పద్మ రాణి ,సావిత్రిబాయి, విజయ లక్ష్మి, రమాదేవి, లక్ష్మి ,చెన్నమ్మ తదితరులతోపాటు 300 మంది అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఊట్కూర్: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం





మఖ్తల్ లో అంగన్వాడీలు చేస్తున్న 12 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్ష కు సీతా దయాకర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై మద్దతించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడీ ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నార న్నారు. వీరిని ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని. ఆరోపించారు షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కనీస వేతనం 26000 వేలు చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రాట్యూవిటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్ల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో , సిఐటియు జిల్లా నాయకులు గోవింద్ రాజ్ , అంగన్వాడీలు విజయలక్ష్మి మంజుల , నర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. భాగ్యలక్ష్మి, సునీత, గిరిజ , వాయిదా బేగంవెంకటమ్మ ఉమాదేవి మణెమ్మ శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

- 25 నుంచి ఆశా కార్యకర్తల సమ్మె

నారాయణపేట టౌన్ : యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ. 18 వేలు చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు సెప్టెంబర్ 25 నుంచి సమ్మెలోకి వెళ న్నామని ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ వైద్యాధికారి బాలాజీకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు కావడం లేదని, పారితోషకం పేరుతో ఆశాలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది ఈ ప్రభుత్వమని, కనుక వెంటనే ఫిక్స్ వేతనం రూ. 18000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ, నరసమ్మ, రమాదేవి తది తరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని పీహెచ్‌సీలో వైద్య అధికారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ టీయూ మండల కన్వీనర్ నారాయణ, ఆశా వర్కర్లు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితో షికంను రూ. 18000 ఫిక్స్ విత్తనం చెల్లించాలని డిమాండ్ చేశా రు. ఆశా వర్కర్ల తదితర సమస్యలను పరిష్క రిం చాలని , లేనిపక్షంలో సెప్టెంబర్ 25 నుంచి నిరవధిక సమ్మె లోకి వెళ్తామని తెలియజేస్తూ వైద్యాధి కారికి సమ్మె నోటీస్ అందించారు. పారితో షికం లేని అదనపు పని చేయించరాదని పేర్కొ న్నారు. 32 రకాల రిజిస్టర్లను వెంటనే ప్రభుత్వమే ప్రింట్ చేసి సరఫరా చేయాలన్నారు క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫాంను సరఫరా చేయాలన్నారు. పని భారం తగ్గించాలని, జాబ్ చార్ట్ విడుదల చేయాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెన్ఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టులలో ఆశావర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. వేయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. టీబీ , లెప్రసీ , కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చెల్లించిన కరోనా రిక్స్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులను చెల్లించాలని కోరారు. ఆశావర్కర్లకు ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శివమ్మ , బాలమణి , నరసమ్మ , పుష్ప, రేణుక , మూబీన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





మత్తు పదార్థాలకు.. ప్రజలు దూరంగా ఉండాలి. ఎస్ఐ

ఊట్కూర్ : ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై గోకరి అన్నారు. శుక్రవారం మండలంలోని మొగ్ధంపుర్ గ్రామంలో ఊట్కూర్ ఎస్సై గోకరి ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడంతో అనారోగ్యాల పాలవుతారని , ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని, అలాగే గ్రామాలలో అసాంఘీక కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, కళా బృందం సభ్యులు కానిస్టేబుల్స్ సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన పత్తి రైతులను ఆదుకోవాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : మండల కేంద్రంలోని కొత్తపాలెం, తండా గ్రామాలలో పరిధి లోని రైతులు కావేరి 245 కంపెనీ కి చెందిన నకిలీ ఫౌండేషన్ సీడును రైతులు సాగు చేయడంతో దూది , తాలు విత్తనాలు వచ్చిందని దీంతో జీవోటి పరీక్షల్లో ఫెయిల్ అయి రైతులు నష్టపోతారని శుక్రవారం రైతుల సీడ్ పత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల్లా రంజిత్ కుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఒకవైపు మధ్యవర్తుల దోపిడీ మరొకవైపు కంపెనీ మోసాలతో ఈ ప్రాంతంలోని విత్తనపత్తి సాగు చేస్తున్న రైతులు నష్టపోతున్నారని, కావేరి కంపెనీకి చెందిన ఫౌండేషన్ సీడ్ నకిలీది అవ్వడం వల్ల, వచ్చినటువంటి దిగుబడి దూది మొత్తం తాలు విత్తనాలు ఉన్నదని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే కంపెనీ ప్రతినిధులు , ఆర్గనైజర్లు స్పందించి రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం జరిగే దాకా పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు భాద్య నాయక్, శేఖర్, పాండు, బీమ్ల నాయక్‌లతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు బుచ్చిబాబు, లవన్న, విష్ణు, వెంకట్ రాములు, రంగస్వామి , వీరేశ్, భీమన్ గౌడ్, అంజి, నేతన్న పరశురాముడు, రాము , వీరేష్, జ్ఞానేశ్వర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల అక్రమ అరెస్టులకు ఖండన

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.కాశీనాథ్

నారాయణపేటటౌన్ : శాంతియుతంగా డీఎస్సీ అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్కు వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు కే కాశీనాథ్ ఖండించారు. డీఎస్సీ అభ్యర్థు ల ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని , పీవైఎల్ రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. ధర్నా చౌక్ దగ్గర జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారు ప్రసం గించారు. ప్రభుత్వ హామీ మేరకు.. 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. జిల్లాల పునర్వి భజన తర్వాత రాస్తున్న మొదటి డీఎస్సీ కావడం వివిధ జిల్లాలలో పోస్టుల కంటే ఖాళీ స్థానాలే ఎక్కు వగా కనిపించడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతు న్నారన్నారు. సామాజిక వర్గాల వారీగా ముఖ్యంగా పురుష అభ్యర్థులకు పోస్టులే లేకపోవడంతో నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పోస్టులను పెంచి న్యాయం చేయాలని కోరారు . అభ్యర్థుల వినతి మేరకు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొత్తం ఖాళీలను బహిర్గతం చేసి పూర్తి స్థాయిలో డీఎస్సీ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిజానికి అలా చేసినప్పుడే జిల్లాల విభజనకు ఒక అర్థం పర్థం ఉంటుందని లేకపోతే నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళనవ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తదితర అనేక శాఖలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1,92, 000 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిందని, వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 55000 కాంట్రాక్టు, 58000 ఔట్సోర్సింగ్ ఉద్యోగులని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన డీఎస్సీ అభ్యర్థులను స్థానిక పోలీస్ స్టేషన్లో కలిసి సందర్శించారు. అరెస్టు చేసిన వాళ్లని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

శాంతియుతంగా తమకు న్యాయం చేయాలని కలెక్టరేట్ కార్యాలయానికి శుక్రవారం డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా వెళ్లి మెమోరండం ఇవ్వడానికి ప్రయత్నించిన డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా పోలీసులు అడ్డగించి అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నాయకులు ఖండించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నది. జిల్లాల పునర్విభజన తర్వాత రాస్తున్న మొదటి డీఎస్సీ కావడం వివిధ జిల్లాలలో పోస్టుల కంటే ఖాళీ స్థానాలే ఎక్కువగా కనిపించడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. సామాజిక వర్గాల వారీగా ముఖ్యంగా పురుష అభ్యర్థులకు పోస్టులే లేకపో వడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పోస్టులను పెంచి న్యాయం చేయాలని కోరారు. అభ్యర్థుల వినతి మేరకు.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొత్తం ఖాళీలను బహిర్గతం చేసి పూర్తిస్థాయిలో డీఎస్సీ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్ చేస్తున్నది. అలా చేసినచో జిల్లాల విభజనకు ఒక అర్థంపర్థం ఉంటుందని అన్నారు. లేకపోతే నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

హామీని నిలబెట్టుకోవాలి : జిల్లా ప్రధాన కార్యదర్శి

కొల్లాపూర్ : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేదంటే గ్రామపంచాయతీ కార్మికులు మళ్లీ సమ్మె చేపట్టనున్నట్లు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాల కార్మికులు నిరసన తెలియజేస్తూ సీనియర్ అసిస్టెంట్ వాస్‌కి సమ్మె నోటీసు అందజేశారు. కార్మికులు 34 రోజులు సమ్మె చేసినప్పుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి మీరు సమ్మె విరమిస్తే నా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఆర్థికపరమైన సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పి కార్మికులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు వచ్చే నెల ఒకటో తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ 2న సమ్మె లోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలస్వామి మండల ప్రధాన కార్యదర్శి మహబూబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు కమిటీ సభ్యులు వెంకటేష్, పరమేష్, సాయిరాం, అంజనా చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

